ఆంధ్రభూమి వినోదాన్యాసాంతవారపత్రిక
ఆదివారం 6-8-1972

నారదుని భూలోక పర్యటన

—పార్నంది సరోజ

(గతవారం తరువాయి)

"పే అణాకు చెప్పు"

భోజనం చేసిన తరువాత ఆలోచిస్తూ పడుకున్నారు నారదులవారు పక్క గదిలోని వ్యక్తితో తనకు బాగా పరిచయమయింది. ఆయన అదేదో బ్యాంకు ల గురించి పోగంటసేపు చెప్పాడు. అదెదో బ్యాంకు పేరు చెప్పి ఐదురూపాయలు కట్టమన్నాడు. డిపాజిట్టు ఇలాగే ఇంకా ఎంతో కడితే చెక్కు బుక్కు ఇస్తారట అప్పుడు తన దగ్గర కాష్ లకపోయినా ఆ అమ్మ వాడి పేరు దాని మీద రాసి ఇవ్వవలసిన మొత్తం దాని మీద వేస్తే అది చూపించుకొని వాళ్ళె తమ్మకుంటారట డబ్బు బ్యాంకు నుంచి ఇంకా అదికాకుండా పనం కట్టిన దానికి వడ్డీ కూడా ఇస్తారట.

ఈ పథకం చాల బాగుంది. ఎలాగైనా దీన్ని చైకంతరంలో ప్రవేశపెట్టాలి ఆ చెక్కు బుక్కు ఎలా ఉంటుంది. అంటే తన దగ్గరున్న ఓ పాత బుక్కు కూడా చూపించాడు. కాపాలంటే ఉంచేసుకోమన్నాడు తననే తాను ఇంకోటి తెచ్చుకుంటాడట కూడాను. పాపం.

ఇలా ఆలోచిస్తూ లేచి నిలబడి కిటికీలోంచి చూశాడు. "కరకరా బఠాణీలు" అమ్మేవాడు కన్పించాడు. నోరూరింది ఊరదూమరి. వెంటనే శిష్యుణ్ణి పిలిచి బఠాణీలు కొనుక్కొని రమ్మన్నాడు.

అసలే హోటలు టూటిలో పిసిగిపోయిన శిష్యుడంగారికి కరకర బఠాణీల మీద మోజు పొంగిపొరలి ఒక్కఅంగలో రోడ్డు దేటుకున్నాడు. ఓ పావలాకు— బఠాణీలు ఇవ్వు" అన్నాడు వాడు ఓ సన్నం కాగితం దబ్బాతో కొన్ని సార్లు కొలిచాడు. కొలిచిన్నవి తీసికొని తక్కువగా వచ్చాయి అని గొడవపడుతూ వెనుదిరిగాడు శిష్యుడు.

"బాబా ఖరీదే" అడ్డనెన్న వారి తేసాడు బఠాణీలవాడు.

"వెయిట్. వెయిట్" అంటూ కిటికీలో చి నారదులవారు చస్తున్నారాలేదా అని గమనించి ఓ నాలుగు బఠాణీలు బిరబిర కరకరా నమిలి మింగేసి లోపలికెళ్ళాడు.

లేక పోతే నారదులవారు వాసన పసిగట్టేస్తారని తనను నువ్వు స్వామిని కరచిన కుక్కవురా నా కోసం తెప్పించినవి నువ్వే మెక్కేస్తున్నావు, పై గా కిబలిలా ఎంగిలి మంగలం చేస్తున్నావు అని అట్టి ఆజ్ఞలు వేస్తారని, భయ పడ్డాడు శిష్య కళవామణువు.

నారదులవారు అక్కడికి ఇచ్చిన ఒకా జేల వైపు ఓ చిన్న చూపు చూసి, శిష్యుని వైపుకు చురుగ్గా తిరిగి "ఇంత తక్కువ ఉన్నాయేమిటి? ఇంకోటు అకాసివి పట్టుకురా" అనారు

వాసన పసిగట్టనందుకు సంతోషించి మళ్ళీ రోడ్డు మీదకు పరిగెత్తాడు పరమాజువు

"ఇంకా రెండణాలవి" అన్నాడు. ఒకా జీలవాడు మళ్ళీ నస్సం దబ్బాతో కొలిచి ఇచ్చి. "అబ్బే ఏసాలవు రె అణా" అన్నాడు తన సొర కిటువుగా (ఒకాజీ లంతా న్యుదువుగా లేదు ఆతని స్వరం

"ఫర్ పైలా" అనుకుంటూ వెళ్ళాడు శిష్యుడు

అదొవ్వాణా బఠాణీలు నారదుల వారికి చ్చేసి "స్వామీ, కిస్తీ. రోనెమ్ తొందరిగా ఇవ్వండి మనీ అమితలవాడు తిందినా లాడుతూ లేటయితే" అన్నాడు

నారదులవారు పిసుక్కుంటూ (తొందరగా తినడానికి వీలుకుండా ఉందేనని) పర్సులో చెయ్యి పెటి చూసే దూపాలు పోతుంది చిల్లర లేదు అదిసే "నీ దె మొదటి బోణీ చిల్లర లేదు" అని త్రిప్పి కొట్టాడు బఠాణీలవాడు. శిష్యుడు పరుగులు పెడుతూ వచ్చి "స్వామి చిల్లర లేదట ఆక్రి వర్ దగ్గిర" అనాడు చిటపటలాడూ

నారదులవారికి క్షణం బుర పన్నే యడం మానేసింది. (అంటే పీరు నమ్ముతారా?) కాని ఇంటలిజంట్ ఒరికాదూ మరి. ఇమీడియట్‌గా ఓ అయిడియా వచ్చింది

అదే పక్కగది పెద్ద మనిషి ఇచ్చిన చెక్కు సంగతి (కాదు చెక్కు బుక్కు సంగతి) తన డిపాజిట్టు ఎలాగూ అయిదు రూపాయలుంది ఆ. ఆరణాలకు చెక్కు రాసిస్తే సరి వాడే పోయి తెచ్చుకుంటాడు. హాయిగా పీడ విరగడ అవుతుంది అంటే అనుకొని సొరుగులోంచి చెప్పు బుక్కు లాగి ఆరణాలకు చెక్కు రాసిచ్చి శిష్యుని చేతికిచ్చారు బఠాణీల వాడికిమ్మని(అంతకు ముందే బఠాణీలవాడి పేరు తెల్సుకున్నారులా ఉంది)

శిష్యుడు అప్పటికి భయపడుతూనే ఉన్నాడు. తాను ఇంత లేటు చేసినందుకు వారు రంకె లేస్తారేమో, కుమ్ముతారేమో నని (హర్న్స్ (కొమ్ములు) లేవుకదా, హౌకుఇట్ పాసిబుల్?) అయినా తప్పదుగా మరి

వెళ్ళి ఆ కాయితం వాడికి చూపించాడు. దాన్ని చూడగానే వారు తోక త్రొక్కిన త్రాచులాగ, నిప్పు తొక్కిన కోతిలాగ, బహుశ్ ఎక్కెట్ అయిపోయి ఆ కాయితం లాగి చూసి "ఇదేందిరా ఛీ అజా ఇమ్మంటే కాయితం ఇచ్చి ఏసాలేత్తవ్. అంత గతి లేనోడివి మాల్ (నరుకు) ఎందుకు తీసికొన్నావ్? ఎలు రూపాయతీ స్తరా. పూ! పూంకరించాడు.

శిష్య పరమాణువుకు ఏమీ తోచక "అదంతేనయ్యా అది చెక్కు చిల్లర లేదని అహిరోసే తెల్సాని కాయితం. ఇది తీసి కెళ్ళి నువ్వా బ్యాంకులో ఇచ్చావంటే నీ ఆరణాలు నీకిచ్చేస్తారు నువ్వు చేంజ్ లేదని ఏడ్చబట్టే ఇది ఇస్తున్నాము అన్నాడు. శివమెత్తింది బఠాణీల వాడికి.

"చెక్కుట చెక్కునీ ముక్క చెల్లా, నీతోక్క స్వామీ" అని చెప్పు పట్టుకొని "కిఇబ్బాను స్వామీ, ఇబ్బాను ఒకే సారికాదు ఇరవై ఐదు సార్లు" అన్నాడు ఏడుపు దిగమింగుకుంటూ

"అయితే ఎందుకు అడడం లే మీ ఏమిటి సంగతి? ప్రకృతి స్తంభించిందా?" అన్నాడు కోపంగా.

"ప్రకృతి కాదండి సంభించినది. మన ఖర్చులో బుద్ధి స్తంభించింది" అన్నారు లోపలికి పిల్లా ఎవరో.

టక్కున నోరుమూసుకున్నారు నారదుల వారువస్ శిష్యులుంగారు, ప్రక్కగదిలోని పెద్ద మనిషిని చూడగానే అసలు విషయం అడుగుదామని నారదులవారు అనుకుంటూం డగానే ఆయన నవ్వుతూ "అదేమిటండీ, నిన్ననే అడుగుదామనుకున్నాను. చిన్న పిల్లలు కట్టుకునే ఆ బాలీ ఎందుకు కొన్నారు? అది అడుతుందనుకున్నారా, పిచ్చికాకపోతే ఇంటికి అది ఎవరికోసం. మీ ఊరి కెళ్ళినప్పుడు ఎవరికిస్తారది?" అన్నాడు.

"అది చాల చీప్‌స్ట్ అండీ పదిపైసలకు కనబడి. ఏమనుకున్నారు? అది అర డంటూరేమిటి? మరో చోటయితే నూటయాభై కి తక్కువ కాదు. మా అదృష్టం కాక పోతే మాకు దొరుకుతుందా అది అంత రేటుకు. ఏపయిందోకాని మావాడు దానికి సరిగా "కీ" ఇచ్చినట్టు లేదు. అదీకాకుండా వెదర్ డిపెక్ట్ కూడా ఉంటుందిస్మండీ, అలాంటి వినేనింకా నాలుగు బాలీలు కొన్నాను" అన్నారు నారదులవారు.

ఆయన నవ్వలేక సతమతమవుతూ "అది శుద్ధపోవాటీసుండీ. అది పస్తేయనది" అని దాని సంగతంతా వివరించి చెప్పారు.

అంతావిన్న నారదులవారు తలముక్కం (సిగ్గుతో) వంగ్రమొహం వేసారేమో? చేశారు

తరువాత చెక్కు సంగతి తెల్సుకోవ్ ఆ ప్రక్క గది పెద్ద మనిషి. దాన్ సంగతి కూడ ఎక్స్‌ప్లెయిన్ చేసి పోస్తండి రిలీఫ్‌గా ఉంటుంది. సాయంత్రం అలా షికారు వెళ్దాం. రెడీగా ఉండండి. అంటూ వెళ్ళి పోయారు.

"ఊర్వశి"

రోడ్డంతా కోలాహలంగా ఉంది. అందరూ "ఊర్వశి... ఊర్వశి..." అంటూ అరుస్తున్నారు. ఒకర్నొకరు (తోసికొంటూ పరుగెడుతున్నారు. ఇసుకలమీద రోడ్డంతా "ఫిలప్" అయింది. అందరూ ఏమేమో గుసగుసలు చెప్పుకొంటున్నారు.

నారదుల వారికి కూడా యాంక్సైటీ ఎక్కువయింది ఊర్వశి ఇక్కడెలా ఊడి పడిందని ప్రక్కనున్నాయనను అడుగుదామని చూశారు (ప్రక్కకు ఏడీ, ఇంకా ఎక్కడుం ఆయన కూడా ఉడాయించాడు దూరంగా గుంపుల్లో తోసుకుంటూ పోతున్నాడాయన.

దిప్పుతోచక, వెళ్ళుటకు దారి కానక అర్చటనేగల ఒక ఒండరాతిపై కూర్చున్నారు నారదులవారు శివ్యసమేతులై.

ఊర్వశిని నాదగరకు రానీకుండా వీళ్ళంతా ఇలా అడుపెడుతున్నారేమిటి? 'రాస్కెల్స్' తిట్టుకున్నారు నారదుల వారు.

'అయినా శిష్యా, యీ ఊర్వశికి ఏం కొంపలు మునిగాయని ఇక్కడికొచ్చింది. కావలసిన టాయిలెట్ సామానంతా నే తెస్తానన్నానా. వేలం వెర్రిలా వీళ్ళంతా అమెను చూడానికిలా పిరగబడడమేమిటి? అసలు వీళ్ళకెలా తెల్సు అ ఇ. తి ఇక్కడకు వేంచేసిందనిః సెన్సేషన్ గీస్ కాక పోతే ఇలా ఎగిసిపడుతున్నారేం వీళ్ళు' అనే శంతో మండి పడ్డారు నారదులవారు. ఇంతలో తమ స్నేహితుడొచ్చాడక్కడకు.

'రండి మీరూ చూద్దురుగాని ఊర్వశి...' అంటూ ఊర్వశికి ప్రక్కన ఇంకెవో తగిలించాడు

కొయ్యబొమ్మలా నిల్చున్నారు నారదుల వారు

'ఊర్వశి అసలు పేరేనయ్యా, మీరు ఇంకేమిటో ప్రక్కన తగిలించేస్తున్నారు. నాకు తెలీదనుకుంటున్నారేమిటి?' అన్నారు నారదులవారు. (తాను నారదుడు, స్వయాన నారదుడు, దేవలోకం నుంచి వచ్చాను అని చెబుదామనుకున్నాడు. కానీ మన సొప్పు లేదు.)

'అసలు పేరు కాదండీ అసలు పేరు పలానా' అని ఏదోచెప్పాడు అతను.

'అసలు ఊర్వశిని ముందు నాదగ్గరకు రానీకుండా అంతా ఎందుకు అడ్డుపెడుతున్నారు? నన్ను టాయిలెట్ సామాను తెమ్మనికూడా చెప్పింది'అంటూ ఇంకా ఏ మేమో చెప్పారు నారదులవారు

ఆయన, ఊయనకు పిచ్చి పట్టిందేమో నని (కొద్దిగా నట్‌టూజ్ అనుకున్నాడు తెండి) క్షణకాలం ఆదిరిపడాడు.

కాని అమాయకుడైన ఆయన తత్వం ప్రొదున చెప్పు విషయంలోనూ, వాచి విషయంలోనూ ఉట తెల్ల మయింది కనుక అంతా వివరించిచెప్పాడు ఆయనకు ఊర్వశి అనేది బిరుదు అని, అది ప్రతి సంవత్సరం ఒక్కొక్కరికి ఇస్తారని, యీ సంవత్సరం ఫలానావాళ్ళకు అది వచ్చిందనీ, ఆమే యీరోజు ఇక్కడకు వచ్చిందనీ అంతా అర్థం అయ్యేలా ఎక్సాటరీక్‌గా తెలిపాడు.

ఈలోగా ఊర్వశిగారినలకారు ఆటుగా వచ్చింది అందులోకూర్చునిఉన, ఊర్వశి గారిని చూసి నారదులవారికి ముచ్చెమటలు పోసాయి. నోటమాట రాలేదు. మనసులోనే జేరీజు వేసికొన్నాడు, అసలు ఊర్వశికీ, యీ ఊర్వశికీ లేదా

అయినా బయటికేం పొర్తలేదు.

నారదులవారు కుడుటబడ్డారని తెల్సుకున్నాక ప్రక్కగది పెద్ద మనిషి కాస్త కుదుటపడ్డాడు తృప్తిగా ఊపిరి పీల్చుకున్నాడు. ఈ చోద్యమంతా శిష్యుడు మాత్రం అమాయకంగాచూస్తూనే ఉన్నాడు.

జలకాలాటలలో

గది చేరకున్నాక బాలా విషయాల గురించి చర్చించుకున్నారు మరు రోజు

(మిగతా 4వ పేజీలో)

కథానిక:

కంటిలో కారం

—న. వాచ. మధు

రాంబాబుకు భయంగావుంది

రాంబాబుకు యాభై రూపాయలు కావాలి యాభై రూపాయలు లేని రాంబాబు హృదయంలో పెద్ద భయం

యాభై రూపాయల చుట్టూ తిరుగుతున్నాయి రాంబాబు ఆలోచనలు.

యాభై రూపాయలు అవసరంపడ్డ రాంబాబుకు ఉద్యోగంలేదు. చదువా బి ఏ పాసైనాడు. ఉద్యోగందొరుకలేదు. దేశంలోని నిరుద్యోగుల రిజిస్టర్‌లో, ఎన్నో పేజీలో ఎన్నోవ వెల అంద. ప్రక్కన ఆయనపేరుంది ఆయనకు ఆలియదు. చదివినంత కాలం ప్రభుత్వం దయతలిచి యిచ్చిన "స్టైలర్ షిపు"పుస్తకాలకు సరిపడితే తండ్రిచెమటోడ్చిన కష్టం అన్నం పెట్టేది. బాధ్యతలు మీద పడుతున్నాయిని అలియగానే, తండ్రి ఇక పోషించలేని మనుసుకు తట్టగానే, చదువు ఆగిపోయింది. యాభై రూపాయలు అవసరం. అవసరమనేకంటే, అత్యవసరమనే చెప్పాలి. ఉద్యోగమనే మేడ ఎక్కటానికి, మెట్లుల్లాంటివి యాభై రూపాయలు

యాభై రూపాయలు ఎట్లాసంపాదించాలో రాంబాబు నాల్గురోజులనుండి ఆలోచించినా మార్గం కనిపించలేదు. నాయన సడుగాలంటే. ఉదయం, సాయంకాలం, తూరగాయలకు చిల్లర పైసలులేని నాయన, అన్ని రూపాయలు ఎట్లాయివ్వగలడు? అమ్మనడుగాలంటే, అమ్మ కష్టాని కొచ్చే రూపాయలన్నీ, నాయనకే ఇస్తుంది స్నేహితుల నడుగాలంటే, ఒకటి, రెండూ, యిచ్చే స్నేహితులే కాని. పదులు యిచ్చే స్నేహితులు లేరు గురుస్న "పున్న" వాళ్ళను అడుగాలంటే, ఉద్యోగం చేతిలో లేని తన కెవరు చేబదులిస్తారు? ఎరతెగని ఆలోచన భయం (పారంభమయ్యింది.

అసలు రాంబాబుకు రూపాయల అవసరం గూర్చి ముందుకథయిది

రాంబాబు బి.ఏ. పస్టు క్లాసులో ప్యాసయ్యాడు. బి.ఏ చదువటానికి, ప్యాసు కావటానికి, రాంబాబు (శమకంటే, తండ్రి (శమ చాలాగొప్పది రాంబాబు తండ్రికి రాంబాబు పెద్దకుమారుడు కాక, ఇంకా ఇద్దరు కుమార్తలు, ఇద్దరు కుమార్రెలున్నారు రాంబాబు తండ్రి రాత్రింబవళ్లు పడ్డ కష్టానికి, వచ్చే (ప్రతిఫలంతో ఏదో విధింగా రాంబాబును చదివిస్తూ, మిగితాపిల్లలను చదివిస్తున్నాడు రాంబాబు చదువు చూచి, రాంబాబు తండ్రి కష్టాని చూచి, చాలా మంది బంధువులు "ఏం చదువులో యివి, చదివితే మనకు ఉద్యోగం దొరుకుతుందా?"— "అంతా అయిన వాళ్ళకే దొరుకుతాయి"——"ఏ దానికైనా అదృష్టంకావాలి"- "ఉద్యోగం చేసేవాళ్ళు చేసుకొన్న పెళ్ళామునే సాకలేరు" "చదివింపే కంటే ఇంట్లో పనిని నేర్పిస్తే హాయిగా బతుకగలరు"—పదిమంది పది రకాలు మాట్లాడారు అందరి ఉద్దేశ్యాలు "చదువు మానివించమని" కాని రాంబాబు తండ్రి వీరి మాటలు లక్ష్యపెట్టక, డబ్బుకు కష్టమయితే ఉన్న ఎకరం పొలమమ్మి రాంబాబును చదివించాడు. రాంబాబు బి.ఏ. పాసయ్యే సరికి రాంబాబు తండ్రిని పృథివ్యం వరించింది.

తాను బీ ఎ. వరకు చదువాలని, రాంబాబుకు పెద్ద ఆశ. ఎం.ఏ. చదివితే, ఉద్యోగం అందులో ఆఫీసర్ ఉద్యోగం తనను వెదుక్కొంటూ వస్తుందని. అప్పుడు తన తమ్ముళ్ళను పెద్దగా చదివించవచ్చని, చెల్లెళ్ళను పెద్ద చదువులు చదివిన వారికివ్వవచ్చునని, మహా మహా కొరికలు రాంబాబు మనుసులో వున్నాయి. తన గమ్యాన్ని చేరుదామని, తొందరగా, ఏకాగ్రతతో, పట్టుదలతో నడుస్తున్న రాంబాబుకు, దారిద్ర్యం, అనే గోడ దారి కడ్డంగా, నిల్చుండి అడ్డగించింది. గతంతరం లేక రాంబాబు పరుగునాపి, నిటారుగా నిల్చుండి దారి మళ్ళించి సంసార బాధ్యత తన కర్తవ్యంగా భావించి, ఉద్యోగాన్వేషణఘట్టంలో ముందు మెట్టుగా "ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజ్"లో పేరు నమోదు చేయించి, కార్డు తీయటాని కెళ్ళాడు.

"ఎంపాయిమెంట్ ఎక్స్‌ఛేంజ్"లు నామకార్థం ఎక్స్‌ఛేంజీలని అక్కడ యోగ్యతను బట్టి ఉద్యోగాలు దొరకవని డబ్బు లేదా అధికారం నగ్నంగా తాండవిస్తుందని పాపం, తెలియని రాంబాబు పెద్ద ఆశతో కార్డు తీయటానికెళ్ళాడు. కార్డు తీసుకొనగానే కాల్ వస్తుందని, కాల్ రాగానే ఇంటర్వ్యూ కెలుతానని. ఇంటర్వ్యూలో బి.ఏ పస్టుక్లాసు ఉద్యోగం తనకు సగౌరవంతో యిస్తారనే ఊహయే "ఎక్స్‌చేంజ్" కెళ్లిన రాంబాబుకు, కార్డుతీయటంలో వున్న చిక్కులు, కార్డు రావటానికున్న దారి, ఉద్యోగం దొరకటానికి నులతోపాయాలు, తెలియవు అసలు మన దేశంలో చదువులో తెలివి తేటలు కలవాళ్ళు, సరియైన దారి ద్వారా గమ్యాన్ని చేదుకామనే ఆశతో, పక్కదారిలోకివెళ్ళరు. సరిగా చదువుకొని వారు పక్కదారి తప్పి శరణ్యం లేదనుకొని, ప్రక్కదారి ద్వారా గమ్యాన్ని చేరుతారు. దేశంలో మామూలుగా జరుగుతున్న విషయం "సరియైన దారి కాక ప్రక్కదారి గమ్యాన్ని చేర్చించటం.

ఎంతో కష్టపడి పది రూపాయలుఖర్చు పెట్టి దీనంగా మాట్లాడి, కార్డు తీసాడు రాంబాబు.

కార్డు తీసి అరునెలలయింది. ఒక ఉద్యోగానికి ఇంటర్వ్యూకు రాంబాబుకు కాల్ రాలేదు.

ఎన్నోసార్లు వెళ్లి యు.డి సి. నడిగారు.

"నీ కంటే సీనియారిటిగల వాళ్ళు చాలా మంది ఉన్నారు" అన్నాడు యు డి సి.

నిజమే అనుకొన్నాడు రాంబాబు

కాని నిజం అలస్యంగా తెల్సింది రాంబాబుకు. "కాల్స్"ను డబ్బుకు అమ్ముతున్నారని. మిత్రుడు వెంకట్రావ్‌చెప్పాడు రాంబాబుకు.

అదే కొత్త విషయం చెప్పాడు వెంకట్రావ్.

"నేను పనిచేసే ఆఫీసులో యల్.డి.సి ఉద్యోగం ఒకటి ఖాళీవుంది. "ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజ్" ద్వారా ఉద్యోగాన్ని భర్తీచేసుకొంటారు. నీవు కాలతెచ్చుకుంటే ఆఫీసర్ గారికి మొదటి నెల కట్నంగా మాట్లాడి, నేను ఉద్యోగం యిప్పిస్తానన్నాడు" వెంకట్రావ్.

కొత్తఆశలు చిగురించాయి రాంబాబులో "ఎన్ని కష్టాలయినా సరే కాల్ సంపాదించాలని. ఈలాంటి అవకాశం మళ్ళీరాదను కొన్న రాంబాబు యు. డి. సి. వద్దకెళ్లి:

"సార్! నేను బాలా రోజులక్రితం కార్డు తీసాను ఇంతవరకు ఒక్క కాల్ కూడా రాలేదు" అన్నాడు.

"ఉద్యోగాలుంటేగా?"

"పీ డబ్ల్యు. డి. ఆఫీసులో ఉద్యోగ ముందటగా"

"ఏం ఉద్యోగం ?"

"యల్.డి.సి."

(భ్రాస్తున్న చెయ్యినాపి ఆశ్చర్యంతో తలెత్తి రాంబాబు కళ్లలోకి చూస్తూ "నీ కెవరు చెప్పారు" అన్నాడు యు.డి.సి

"ఆ ఆఫీసులో వాకాక (ప్రెండున్నాడు సార్".

"నిజమే కాని నీ కంటే సీనియారిటీ వారికి కాల్ యిస్తాం"

రాంబాబుకు అర్థంకాలేదు. ఏమి మాట్లాడాలో తెలియలేదు. బియ్యంతెమ్మని అమ్మ యిచ్చిన పది రూపాయలనోటు జేబులో నుండి తీసి, టేబుల్‌మీద పెట్టి" ఇవి తీసుకొండి సార్" అన్నాడు.

అటూ - ఇటూ చూచి జేబులో పెట్టుకొన్నాడు యు.డి.సి.

"కాల్ ఇస్తే నాకు తప్పక ఉద్యోగం దొరుకుతుంది" అన్నాడు రాంబాబు.

"నీకేమీ నమ్మకం?"

"ఆ ఆఫీసర్‌తో మాట్లాడాను" చిన్న అబదమాడాడు రాంబాబు.

"కాని నా చేతిలో ఏమీలేదు. ఆఫీసర్ గారు నెమ్మ లిస్టు యిచ్చి వీరికి కాల్స్ తయారుచేయ్! అంటారు. మేము తయారు చేసి యిస్తే ఆఫీసర్ సంతకం చేస్తే ఇన్ వర్డ్-లెటర్ వర్డ్ వాళ్ళు పోస్టుచేస్తారు"

అనవసరంగా పది రూపాయలు యిచ్చానను కొన్నాడు రాంబాబు.

ఆఫీసర్‌ను కలవాలనుకొన్న రాంబాబు ప్యూను ద్వారా తన కోరిక తెల్పటానికి చిన్న కాగితంమీద తన పేరు వ్రాసి ఆఫీసర్‌గారి సమ్ముఖమునకు పంపించి, ప్రియుని కొరకు ఎదురుచూచే ప్రేయసిలా, ఆహ్వానం కోసం-కాదు పిలుపుకోసం ఒకగంట సేపు నిరీక్షించాడు.

ప్యూను ఆఫీసర్‌గారి పర్మిషన్ లేగానే మనుసులో ఒక విధమైన భయం పడగ లెత్తగా లోనికెళ్ళాడు రాంబాబు.

పెద్ద టేబుల్ టేబుల్ ముందు నల్లటి కుర్చీ, కుర్చీలో ఎర్రటి ఆఫీసర్. ఆఫీసర్ ముందు టేబుల్‌మీద కాగితాలు, కాగితాలను, పరిశీలిస్తూ, సంతకం పెడుతున్న ఆఫీసర్ ఎడమచేతి (వ్రేళ్లమధ్య సిగిరెట్టు, కుడిచేతి (వ్రేళ్లమధ్య పెన్ను కళ్లకు నల్లటి

(మిగతా 6వ పేజీలో)

నక్షత్ర శకలాలవల్ల పయొనీర్‌కు చిక్కులు

జూలై 15తో (ప్రారంభమైనపీడు నెలల కాలం స్వర్గంలోకాలకై మానవుడు యుగయుగాలుగా చేసే అన్వేషణలోనూ, అంతరిక్ష ఆదునిక పరిశోధనల భవిష్యత్తుకూ అతి కీలకమైన మట్టులలో ఒకటి కావచ్చు.

ఆ రోజున, గురు (గహాభిముఖంగా పయనమైన పయొనీర్-10 అనే 550 పౌనల బరువుగల ఒక అమెరికన్ వ్యోమనౌక ఖగోళవేత్తలు "అస్టరాయిడ్ బెల్ట్" అని అంటున్న సుదూర అంతరిక్ష (ప్రాంతంలోకి (ప్రవేశించిన తొలి మానవ నిర్మిత ఉప (గహం అయింది. ఇంతవరకు మానవునికి తెలిసిన వాటిలో ఈ (ప్రాంతం అతి కంటకమయిన మార్గం.

ఓక ఆకారంలో ఉండే ఈ (ప్రాంతంలో సూర్యుని నుంచి భూమి ఎంత దూరంలో ఉన్నదో అంతకు రాదాపు తొడున్నర రెట్లు దూరంలో దుమ్ము దూళితో కూడిన పెను రాళ్లలు సూర్యుని చుట్టూ తిరుగుతుంటాయి. ఈ (ప్రాంతం గుండా పయొనీర్-10 పీడు నెలల (1973 ఫిబ్రవరితో అంతమయ్యే) సంక్షిప్త (ప్రయాణం సౌరవ్యవస్థ ఆవల, ఆ అనంతర విశ్వంలోని వ్యోమ నౌకల రాబో పరిశోధనకు అత్యంత కీలకమైనదిగా ఉండబోతుంది.

"అస్టరాయిడ్" అనే ఈ దుమ్ము దూళి పెను రాళ్లలు ఒకొక్కటీ500మైళ్లు వెడల్పు గల పెద్ద పెద్ద రాతిగుట్టల నుండి చిన్న చిన్న గులకరాళ్ళ దాకా వివిధ (ప్రమాణాలలో ఉంటాయి ఎన్నో లెక్కలేని ధూళికణాలు ఉంటాయి. ఈ అస్టరాయిడ్లు సూర్యుని చుట్టూ చిన్న చిన్న ధూళికణాల వలె సెకనుకు రాదాపు 12 మైళ్ల వేగంతో తిరుగుతుంటాయి.

ఒక చిన్న ధూళికణం నైనా ఉక్కు బాణంతో తీకొన్నా పయొనీర్-10 తెచ్చే పరికరంతో ఈ పయొనీర్-10 (ప్రయాణిస్తూ వేగంతో తీకొంటే పయొనీర్-10 నౌకకు పొడవమో లేదా పూర్తిగా ధ్వంసం కావడమో జరిగివచ్చు.

(ప్రమాదకరమైన ఈ యాత్రాగమాన్ని పయొనీర్-10 గడిపిందంటే ఇక అనంత విశ్వంలోకి ఏ అడ్డు లేని రాచ మార్గం ఏర్పడినట్టే ఆ ఊపులో అనుదూర (ప్రాంతాలలో పరిశోధన అనేది మానవుని ఇష్టానుసారం జరిగే క్రీడ అవుతుంది.

ఈ బల్లు మూలంగా పయొనీర్-10 యాత్ర జిగ్నమైనా లేక వ్యామాతం ఏర్పడినా, 15 ఏళ్ళ (కితం అంతరిక్ష శకలం (ప్రారంభమయ్యే దాకా మూగురుత్వాకర్షణ శక్తివేగ ఖగోళ ఉపగ్రహాల (ప్రాంతానికి మానవుడు, బంధీకుడైనట్లు మానవుడు అతడు కనిపెట్టిన మహాయంత్రాలు సౌర వ్యవస్థలో చెరుగం వ్యాప్తంలో ఖ్రీడీయ పోయినట్టుగానే ఖాపిందపలసి ఉంటుంది

ఈ అస్టరాయిడ్ బెల్టులో పయొనీర్-10 నౌకకు ఏ అవాంతరం జరిగినా ఈ (ప్రాంతాన్ని అధిగమించివేందుకు ఇప్పటి సాంకేతిక విజ్ఞానం చాలదనీ శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. దాటి పరిశోధిచాలంటే ఇంకా మరింత సాంకేతిక నైపుణ్యత అవసరమనీ వ్యోమ శాస్త్రజ్ఞులకు, ఇంజనీర్లకు అది పెద్దచిక్కే కాగలదు.

ఈ పయొనీర్-10 వ్యోమనౌకను ఇంత వరకు ఏ శకటమూ వెళ్లి ఉండని గురు గ్రహాభిముఖంగా 1972 మార్చి 2 తేదీన కేప్‌కెనెడీ (పారిడా) నుండి (ప్రయోగించారు.

ఇంత వరకు మానవుడు అంతరిక్షంలోకి పంపిన వాటి అన్నిటికంటే మిలిచిన శక్తంతో ఈ పయొనీర్-10 (ప్రయాణిస్తూ వేగాంతో తీకొంటే పయొనీర్-10 నౌకకు ప్రయోగించిన పదకొండు గంటలలోనే చంద్ర కక్ష్యను దాటి వెళ్లింది. ఈ దూరం అమెరికన్ చంద్రగాములకు చాదా పు మూడు రోజులు పట్టింది. 1972 మే 25న అంగారక కక్ష్యనుదాటి అప్పటినుంచి మానవ నిర్మిత ఉపగ్రహం అంతకు ముందెన్నడూ వెళ్లి ఉండని (ప్రాంతాల గుండా పయనిస్తూ ఉన్నది.

దీని యాత్రా కార్యక్రమాన్ని బట్టి ఈ పయొనీర్-10, 1978 డిసెంబరు నాటికి సౌర వ్యవస్థలోని అతి పెద్దదైన గురు గ్రహానికి సమీపంగా చేరుకొని, ఫొటోలు తీసి సౌరవ్యవస్థ అంచుకు వెళ్లి చివరకు దానిని దాటి అనంత విశ్వంలోకి పయనించ పలసి ఉన్నది.

అయితే, అంగారక కక్ష్యకూ గురు గ్రహానికి మధ్య అస్టరాయిడ్ బెల్టు అనేది వస్తుంది. అంతరిక్ష యానంలో ఇది ఒక అంతుబట్టని ప్రతిబంధకంగా పరిశోధకులు పరిగణిస్తూ వచ్చారు ఇంత వరకు వెలి స్కోపులతోనే పరిశీలింపబడిన (ప్రాంతమిది.

1,831 అతి పెద్ద అస్టరాయిడ్లను ఖగోళవేత్తలు కనిపెట్టి వాటి కక్ష్యలను లెక్క గట్ట గలిగారు. ఒక మైలు కంటె ఎక్కువ వ్యాస పరిమాణం గల అస్టరాయిడు దాదాపు 50,000 దాకా ఉన్నాయిని ఊహిస్తున్నారు. పెద్ద పెద్ద అస్టరాయిడ్లు ఈ పయొనీర్-10కి అమర్చిన కెమెరా కళ్లబడే అవకాశాలు-150 మైళ్ల దూరం లోపల 30 అడుగుల వ్యాస పరిమాణం గల అస్టరాయిడ్‌ను సైతం ఇది చూడగలుగుతుంది. బహుశా (ప్రతి నాలుగింటిలో ఒకటి దొప్పున ఉంటాయని అంచనా.

అర మిల్లి మీటరు వ్యాస పరిమాణానికి మించిన ధూళికణాలు వాటి విస్తృత పరిధులు కలగ వచ్చునాని ఈ బెల్టులో ఆస్టరాయిడ్లు అతి పలచగా వ్యాపించి ఉండడంతో పాతిక మిల్లి మీటరు కంటె పెద్ద ఆస్టరాయిడ్ కణాలు ఏవీ ఈ పయొనీర్-10 సమీపానికి రాకపోవచ్చునని ఖగోళ శాస్త్రజ్ఞులు కొందరు చెబుతున్నారు.

1973 ఫిబ్రవరిలోగా దీని సమీపంలోకి రాగల అస్టరాయిడ్లను ఫోటోలు తీసి వాటి సైజు, వేగం, మార్గాలను నిర్ణయించేలోగా శాస్త్రజ్ఞులు భూగోళం నుండి రేడియో సంకేతాల ద్వారా పయొనీర్-10 లో అమర్చిన పదకొండు రకాల శాస్త్ర పరికరాలను పని చేయిస్తారు.

అప్పటికి పయొనీర్-10 బెల్టు అవతలి కొనకు చేరుకొంటుంది. దీని పొడవు1,750 లక్షల మైళ్ల వెడల్పు 800 మైళ్లు ఉంటుంది

ఇంత దట్టమైనది కావడంతో అబెల్టు ద్వారా కాకుండా దీని వెలుపలగా వెళ్లే టట్లు వ్యోమ శకటాన్ని (ప్రయోగించడం (బహ్మాండమైన ఖర్చుతోకూడిన దవుతుంది నేటి సాంకేతిక నైపుణిని బట్టి ఈ బెల్టును దాటి వెళ్లి వ్యోమ శకటం జరిపే ఏ పరిశోధనా అయినా దీని గుండా అన్ని అడ్డంకులను దాటుకొని వ్యోమ నౌక పయనించే దానిపైననే ఆధారపడి ఉన్నది.

పయొనీర్-10 వ్యోమనౌక తన రెండేళ్ల యాత్రలో గురుగ్రహాన్ని పరిశోధించడం అనేదే దీని (ప్రధాన ధ్యేయమైనా అస్టరాయిడ్ బెల్టును గురించి ఈ వ్యోమ నౌక జరిపే పరిశోధన శాస్త్ర వ్యోమ పరిశోధనలలో ఈ పథకం వల్ల ఉత్తరోత్తరా కలిగే అతిముఖ్య విజయమని పలువురుశాస్త్రజ్ఞులు అభిప్రాయపడుతున్నారు.

(వాల్టర్ ఫ్రాలిక్)

మానవుడు, బంధీకుడైనట్లు మానవుడు అతడు కనిపెట్టిన మహాయంత్రాలు సౌర వ్యవస్థలో చెరుగం వ్యాప్తంలో ఖ్రీడీయ పోయినట్టుగానే ఖాపిందపలసి ఉంటుంది

ఈ అస్టరాయిడ్ బెల్టులో పయొనీర్-10 నౌకకు ఏ అవాంతరం జరిగినా ఈ (ప్

రైల్వే సర్వీస్ కమిషన్, మద్రాసు

ఎంప్లాయిమెంట్ నోటీసు నం. 2/72–73

దక్షిణమధ్య రైల్వేలో ఈ కింది ఉద్యోగాల నిమిత్తం నిర్ణీత పత్రాలలో దరఖాస్తులు 31–3–1972వ తేదీ సాయంత్రం 6–00 గంటలవరకు (అండమాన్, నికోబార్, మినికాయ్ అమీన్‌దీవి ద్వీపాలలో నివసిస్తున్న అభ్యర్థులయితే 15–4–1972వ తేదీవరకు) దరఖాస్తులు స్వీకరించబడును.

రిజర్వేషన్ ఖాళీ వివరాలు

క్రమ సంఖ్య	కేటగిరీ అండ్ పేరు స్కేలు		షెడ్యూల్డ్ కులము	షెడ్యూల్డ్ తెగ	వెనుకబడిన కులము	వెనుకబడిన తెగ	మొత్తం
26.	ట్రైనీ అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ రు 180–240 కనీస ప్రారంభ వేతనం: రు 160 (పురుషులకుమాత్రమే)	ఎస్. సి.	12	...	6	3	21
		ఎస్. టి.	4	...	5	2	11
		అన్‌రిజర్వ్‌డ్	6	...	4	3	13
		మొత్తం	65	...	38	26	129
28	ట్రైనీ టెలిగ్రాఫ్ సిగ్నలర్ రు 110–200 ఎక్స్‌సర్వీస్‌మెన్ (పురుషులకుమాత్రమే)	ఎస్. సి.	3	1	3	...	7
		ఎస్. టి.	2	...	1	...	2
		అన్‌రిజర్వ్‌డ్	1	...	1	...	3
		మొత్తం	18	1	6	...	26
27	ట్రైనీగార్డు రు 180–225 (పురుషులుమాత్రమే)	ఎస్. సి	24	2	11	...	37
		ఎస్. టి	1	...	1	...	2
		ఎక్స్‌సర్వీస్‌మెన్	1	...	4	...	2
		అన్‌రిజర్వ్‌డ్	...	...	...	...	...
		మొత్తం	3	...	3	...	6
			5	...	6	...	10

ఎస్. సి. – షెడ్యూల్డ్‌కాస్ట్స్; ఎస్. టి – షెడ్యూల్డ్ ట్రైబ్స్

పైన పేర్కొన్న ఖాళీలన్నీ ప్రస్తుతం తాత్కాలికం

వయస్సు: పైన పేర్కొన్న కేటగిరీలన్నిటికి 1–8–1972వ తేదీనాటికి 18 మరియు 28 సంవత్సరాలమధ్య వయస్సు వుండవలెను

అర్హతలు: (I) ట్రైనీ అసిస్టెంట్ స్టేషన్‌మాస్టర్ అండ్ ట్రైనీ టెలిగ్రాఫ్ సిగ్నలర్

మెట్రిక్యులేషన్ పరీక్షలోకాని, తత్సమానమైన పరీక్షలోకాని ఉత్తీర్ణులై వుండవలెను. ఇంగ్లీషులో కంపల్సరీగా కనీసం 40 శాతం మార్కులువచ్చి వుండవలెను షెడ్యూల్డ్‌కాస్ట్స్, షెడ్యూల్డ్‌ట్రైబ్స్ అభ్యర్థులయితే 40% మార్కులు కంపల్సరీకాదు హాయ్యర్ ఎడ్యుకేషనల్ క్వాలిఫికేషన్ గలవారికి ఈ నిబంధన అనువర్తించదు

(II) ట్రైనీగార్డుకు, ఉత్తీర్ణతకు విధించిన కనీస మార్కులకు తక్కువ కాకుండా మార్కులను తెచ్చుకొని ఇంగ్లీషు ఒక కంపల్సరీ సబ్జెక్టుగా మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణులై వుండవలెను.

జీతం :

26వ నంబర్ కేటగిరీకి: 14 నెలల ట్రైనింగ్ కాలంలోనూ నెలకు రు. 180.

28వ నంబర్ కేటగిరీకి: 6 నుంచి 7½ నెలలవరకు వుండే ట్రైనింగ్ కాలంలో నెలకు రు. 110/–

27వ నంబర్ కేటగిరీకి: 1½ నెల కాలంలోనూ నెలకు రు 130.

సెక్యూరిటి డిపాజిట్: 26వనెంబర్ కేటగిరీకి: రు. 800. 28వనెంబర్ కేటగిరీకి: రు. 50

ఇతర నిబంధనలు: 26 మరియు 27 నంబర్ కేటగిరీలకు (ట్రైనీ అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ మరియు ట్రైనీగార్డు) దరఖాస్తుచేయు అభ్యర్థులకు కళ్ళద్దాలు పెట్టుకోవలసిన అవసరం లేకుండా ఐసైట్‌నార్మల్‌గా వుండవలెను. 26వ నంబర్ కేటగిరీకి అభ్యర్థులకు మంచి దేహసౌష్ఠవం వుండవలెను 27వనంబర్ కేటగిరీకి అభ్యర్థులు మానసికంగా ఉత్సాహవంతులు అయివుండవలెను. వ్యవహారములను చక్కబెట్టుటలో మంచి నైపుణ్యము వుండవలెను. రెండు కేటగిరీలకు అటులో నైపుణ్యము వున్నట్లో ప్రాధాన్యత చూపబడును

కేటగిరీలు అండ్ డివిజన్స్ :

ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేయుటకు అర్హతకల్గిన అభ్యర్థులు ఏదైనా ఒక్క కేటగిరీకాని మొత్తం మూడు కేటగిరీలకుకాని కలిపి ఒకే దరఖాస్తుపత్రంలో దరఖాస్తులు పెట్టవచ్చును. అయితే పై కేటగిరీలలో ఏ కేటగిరీకి వరుసగా తమ దరఖాస్తును పరిశీలించవలసికదిగా కోరుతారో ఆ ప్రాధాన్యతక్రమాన్ని వారు దరఖాస్తులో పేర్కొనవలసి వుంటుంది. ఏ ఉద్యోగానికి తమను పరిశీలించవలసివుంటుందో దాని కేటగిరీకి ముందుగా రెండు డివిజన్‌లను మాత్రమే పేర్కొనవలసి వుంటుంది. కేటగిరీలు పేర్కొనబడిన వరుసక్రమం, సూచించబడ్డ డివిజన్‌లు వీటిని వరుసక్రమ ప్రాధాన్యతగా పరిగణింతురు. పరీక్షలోనూ ఇంటర్వ్యూలోనూ అతని ప్రతిభ, వచ్చినస్థానం కాకుండా ఒక అభ్యర్థిపోస్టు ఎదురుగుండా చూపెట్టిన డివిజన్‌లను తప్పించి మిగతావాటికు నియమితుడగుటకు అర్హుడు కాడు

ఏయే కేటగిరీలు వరుసక్రమంలో తమకు కావలెనో వాటిని సూచిస్తూ ట్రైనీ అసిస్టెంట్ స్టేషన్‌మాస్టర్, మరియు టెలిగ్రాఫ్ సిగ్నలర్ కేటగిరీలకు దరఖాస్తుపెట్టు అభ్యర్థులు ఈ కేటగిరీలకు కావలసిన పైన పేర్కొన్న ప్రత్యేకమైన అర్హతలను దృష్టియందుంచుకొనవలెను. పైన పేర్కొన్న అర్హతలు, నియమనిబంధనలు అన్నీ సంతృప్తికరంగా లేనిచో ఆ అభ్యర్థి అభ్యర్థిత్వము పరిశీలింపబడనే పరిశీలింపబడదు.

ఫొటోగ్రాఫ్స్ :

అభ్యర్థులు తాము ఇటీవలనే తీయించుకొన్న ఫొటోగ్రాఫ్‌ల (బస్ట్ మాత్రమే) కాపీలు నాలిగింటినికూడా, ఫొటోలపై తమ సంతకాలనుచేసి అభ్యర్థులు పంపించవలసి వుంటుంది. ఈ ఫొటోలను దరఖాస్తుపత్రం మొదటిపేజీలో అంటించేదరు

పైన నిర్దేశించిన అర్హతలన్నీ కల్గిన అభ్యర్థులు లిఖితపరీక్షకు (మెట్రిక్యులేషన్ స్థాయి) పిలువబడుదురు ఈ పరీక్ష 2½ గంటలపాటు జరుగును. ఇంగ్లీషు అరిథ్‌మెటిక్ మరియు జనరల్ నాలెడ్జి అంశములు ఈ పరీక్షలో వుండును. పరీక్షను ఇంగ్లీషులోనే వ్రాయవలసి వుండును. దరఖాస్తుపత్రం మొదటి పుటలో పేర్కొన్న సమీప రైల్వే స్టేషన్ ప్రాతిపదికమీద అభ్యర్థులను వివిధ కేంద్రాలకు కేటాయించడం జరుగును. పరీక్ష/ఇంటర్వ్యూ పిలుపుకి సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలను పంపించవలసినదిగా అభిలషించుటలో అట్టి నిక్కచ్చియైన చిరునామాను దరఖాస్తుపత్రం మొదటిపుటలో అభ్యర్థులు వ్రాయవలసి వుండును

2. అన్నివిధాలా అర్హులైన షెడ్యూల్డ్‌కాస్ట్స్/షెడ్యూల్డ్ ట్రైబ్స్/మాజీ సైనికుల అభ్యర్థులు దొరకనిపక్షంలో అర్హులైన ఇతర అభ్యర్థులు పరిశీలింపబడుదురు ఉద్యోగములు ఖాళీల తాత్కాలికము అవసరాన్నిబట్టి మారే అవకాశము గలదు. సెలెక్ట్‌అయిన అభ్యర్థులకు నిబంధనల ప్రకారంవచ్చు వ్యయములు ఇవ్వబడును.

25–3–1971వ తేదీకి ముందుగా 1–1–1964 తేదీకికాని అంతకుముందుగాగాని తూర్పుపాకిస్తాన్‌నుంచి భారతదేశానికి వలసవచ్చిన నిర్వాసితులు. షెడ్యూల్డ్‌కాస్ట్/షెడ్యూల్డ్‌ట్రైబ్ అభ్యర్థుల (అర్హులైనవారికి)కు రైల్వేఫీజులు ఇవ్వబడును.

3. (ఎ) (I) షెడ్యూల్డ్‌కాస్ట్స్/షెడ్యూల్డ్‌ట్రైబ్స్ అభ్యర్థులకు (II) చంద్రనగోర్ మినహాయించి మిగతా ఫ్రెంచి సెటిల్మెంట్స్‌లోని మొదటి ఫ్రెంచి మీడియం ద్వారా పరీక్షలలో ఉత్తీర్ణులయ్యి తర్వాత ఇతర మీడియంలలో పరీక్షలకు హాజరయిన అభ్యర్థులకు ఈ గరిష్ఠ వయోపరిమితి ఐదేళ్ళమేరకున్నూ (బి) రిజర్విస్టులకు 40 ఏళ్ళ మేరకున్నూ (సి) (I) ఇండియా లోని మాజీ పోర్చుగీసుప్రాంతాలైన గోవా, దామన్ డయ్యూ ప్రాంతాలవాసులకున్నూ (II) తూర్పు ఆఫ్రికాదేశాలైన టాంగనీకా, కెన్యా, యుగాండా మరియు జాంజిబార్ (ఆంధ్రప్రదేశాలలో ప్రభుత్వోద్యోగాలలో వున్నవారితో సహా) లోని ఇండియన్ అరిజిన్‌గల వ్యక్తులకున్నూ ఈ గరిష్ఠ వయోపరిమితి మూడేళ్ళ మేరకు సడలింపబడును. (డి) 25–3–1971వ తేదీకి ముందుగానూ 1–1–1964 తేదీనకాని అంతకు ముందుగాగాని తూర్పు పాకిస్తాన్‌నుంచి భారతదేశానికి వలసవచ్చిననిర్వాసితులు 45 ఏళ్ళమేరకున్నూ (షెడ్యూల్డ్‌కాస్ట్స్/ట్రైబ్స్ వారికి 50 ఏళ్ళవరకున్నూ) (II) వరుసగా 1–6–1965 మరియు 1–11–1964 తేదీలనాడు, లేనిచో సందర్భాన్నిబట్టి నిర్దేశించిన కాలపరిమితులవరకున్నూ ఉద్యోగము చేయవలసి వుండును.

9. (ఎ) కావలసిన సర్టిఫికెట్‌ల అటెస్టెడ్ కాపీలు/కావలసినన్ని ఫొటోగ్రాఫ్‌లు లేని దరఖాస్తులు (బి) సంతకముచేయబడని లేదా సవ్యముగా పూర్తిచేయబడని దరఖాస్తులు, (సి) తుడుపులు దిద్దులు, ఓవర్ రైటింగ్‌వున్న దరఖాస్తులు (డి) వివిధ రకాల సీరాలలో వ్రాయబడిన దరఖాస్తులు (ఇ) ఈ నోటీసులోనూ, దరఖాస్తుపత్రంలోనూ గల ఇతర ఇన్‌స్ట్రక్షన్స్‌కు అనుగుణ్యముగా సమర్పించబడని దరఖాస్తులు తిరస్కరించబడును

10 దరఖాస్తు పత్రముగల కవరు ది సెక్రటరీ, రైల్వేసర్వీస్ కమిషన్, కాదెల్ రోడ్డు, మద్రాసు–86 అన్న చిరునామాకు పంపించవలెను.

వైజ్ఞానిక వార్తలు

విత్తనాలకు పేన్నీళ్ళవైద్యం

అనగనగ ఓ ఊరిలో పెద్ద తూర్పాటు ఫన్నాడు ఓరోజుఒక బీదవాడు అతని దగ్గరకు వచ్చి 'అయ్యా, నేను బీదవాడి, మీరు నాకు కొట్టిగా పరి విత్తనాలు అప్పు ఇవే నాకున్న కొద్ది పొలంలోనూ విదించి మీ అప్పు మీకు తీర్చేస్తాను' అని అడిగాడు అబూస్వామి పరమ దురాశాపరుడు ఓ పొలెడు ఉడకబెట్టిన వరి విత్తనాలు కొలిచి 'అలాగే దానికేముంది పట్టుకెళ్ళు' అని ఇచ్చాడు ఆ బీదవాడు ఎంతో శ్రమపడి పొలందున్ని విత్తనాలు జల్లాడు విత్తనాలు ఉడకబెట్టినవైనా ఇతను సిజంగా శ్రమపడ్డంవల్ల అవిత్తనాలలోంచి మొక్కలు మొలిచాయట

ఇదొక జానపద కథ. కాని నిజంగా ఉడకబెట్టిన విత్తనాలోంచి మొక్కలు మొలిచిందాడు ఒకసోవియట్ శాస్త్రవేత్త ఈయన పేరు ఎమిన్ గులాలా, ఈయన పరీక్షిత విత్తనాల్ని నాటేముందు వాటిని ఒక్క నిముషం పాటు మరుగుతున్న నీడినీళ్ళలో వుంచి ఆ తరువాత భూమిలో నాటితే మామూలుగా మొక్కలు మొలిచాయట ఈ విధాదివసంత రుతువు చాలా ఆలస్యంగా ప్రారంభం కావడంతో ప్రతివిత్తనాలనువాటే కార్యక్రమం వాయిదా పడింది. ఈ విధంగా పత్తి ఆలస్యంగా పండుతుంది అలాకాకుండావ్యర్థంగా పండేటట్లు చేయాలంటే కొంచం పేన్నీళ్ళి వైద్యం చేస్తే విత్తనాలు చప్పున మొలకెత్తి వచ్చునన్న అభిప్రాయంతో ఆయన, మరుగుతున్న నీళ్ళలో పిడిని ఒక్క నిముషం పంచాలు వేసి ఆ తరువాత భూమిలో జల్లాడు. ఆయన ప్రయోగం ఫలించింది. నాలుగవ రోజుకలాంటి తనాలు మొలకెత్తాయి 'గులసాన్' అన్ని ప్రభుత్వ క్షేత్రంలో ఈ పత్తి మొక్కలు ఏపుగా పెరుగుతున్నాయి

* * *

"పక్షపాత రోగులకు శుభవార్త"

మాస్కోలోని యూరి మిన్లైలో అన్న శాస్త్రవేత్త ఒక కొత్త రకం నాడనాన్ని కనుగొన్నాడు దీనిపేరు "మిడ్‌టన్" దీని సహాయంతో బయో–కరెంట్ చికిత్స ఇవ్వవచ్చు, తన స్నేహితుని సహాయంతో ఈ ప్రయోగం విజయవంతంగా జరిపాడు

తన స్నేహితునిచేతిని ఒక రబ్బరు బెలు లగించి దానిని కరెంట్ తీగలకు కనెక్షన్ ఇచ్చాడు తన చేతికికూడా అదే విధంగా అమర్చుకున్నాడు తన సోదరుని 'మిడ్‌టన్ స్విచ్‌నొక్కాడు. వెంటనే అనిలీగ్రాఫ్ ఆడమీద వచ్చిన పాటలకరగీతలు నాట్యమాడడం ప్రారంభించాయి ఈగీతలు యూరిమినెలో చేతి కండరాలయొక్క బయో–కరెంట్ గీతలు యూరి తన చేతిని అనేక రకాలుగా కదిలించాడు అతని స్నేహితుని చేయికూడా కదలడం ప్రారంభించింది తనకు తెలియకుండా తనచేయి కదులుతోందేమిటనిసిగ్నాకదలకుండాచేయాలని చేయిగట్టిగా కదలకుండా వుంచాడు. అయినా అతని ప్రయత్నం లేకుండా అతనిచేయి యూరిచేయి కదలికకు లయబద్ధంగా కదిలింది ఇది ప్రయోగం. దీనివల్ల ఉపయోగం ఏమిటి? ఉదాహరణకు ఎవరికైనా పక్షవాతంవచ్చి శరీరంలో ఒక పక్క చచ్చుపడిపోయిందనుకోండి ఆ భాగం ఇక కదలదు కాని ఆ భాగాన్ని "మిడ్‌టన్" పరికరంతో కనెక్షన్‌ఇస్తే ప్రయోగంలో విదంగా సరో కనెక్షన్ ఇంకొకరికి ఇవ్వాలి) బయో–కరెంట్ సహాయంతో చచ్చుపడిపోయిన భాగాల్లో చలనంవస్తుంది. ఈ విధంగా ప్రతిరోజూ ఒక అరగంట జరిపితే నెల్లాళ్ళలో ఆ వ్యక్తికి పక్షవాతం పోతుంది.

శరీరంలోని కొన్ని భాగాలు– చేయి కాలు మొహం– పిటిల్లో కండరాల సమూహం వున్నాయి వీటికి కొన్ని ప్రత్యేకమైన విధులున్నాయి. ఆరోగ్యంగావున్న ఒక వ్యక్తిచేతికి, పక్షవాతంతో చేయిపడిపోయిన వ్యక్తిచేతికి కనెక్షన్ ఇస్తే, ఆరోగ్యవంతమైన వ్యక్తిచేయి కదలిక, పక్షవాతంవున్న వ్యక్తి మెదడులో ప్రేరణ కలిగించి ఇదే పిడులను నిర్వర్తించేటట్టు చేస్తుంది అని యూరి మిన్లైలో పేర్కొన్నారు.

ఈ విధంగా సోవియట్ యూనియన్‌లో పక్షవాత రోగులపై ప్రయోగాలు జరుగుతున్నాయి ఇప్పటికే ఎన్నో సత్ఫలితాలు కనపడ్డాయి. ఇది నిజంగా పక్షవాత రోగులకు శుభవార్త.

లాల్‌దర్వాజ మహాకాళి జాతర

హైదరాబాద్, ఆగస్టు 5

లాల్‌దర్వాజాలో వెలసియున్న శ్రీ మహాకాళి మాతేశ్వరి 64వ వార్షికోత్సవం జూలై 28 నుండి ప్రారంభమైనది పంచాయితీరాజ్ చీఫ్ ఇంజనీర్ శ్రీ టి ఎస్ స్వామి నవచండీ పూజ ప్రారంభం చేసారు మాజీ మంత్రి శ్రీ జి వి నారాయణరెడ్డి ఊరేగింపు పూర్ణాహుతి జరిపించారు

రేపు ఆదివారం ఉదయం 4 గం. లకు బలిహరణం, అనంతరం సాయంత్రం 6 గంటలవరకు లోనముజు, రాత్రి శ్రీమతి విజయలక్ష్మి దత్తాత్రేయ ఉపన్యాసం పుష్టి లక్ష్మీనృసింహార్చన హరికథా కాలక్షేపం జరుగుతాయి.

సోమవారం పటాభిషేకం, మధ్యాహ్నం 2 గంటలకు పోతరాజుకు సాత్విక స్వాగతం 3 గంటలకు రంగం. సాయంత్రం 4 గంటలకు జరిగే సభలో ముఖ్యమంత్రి శ్రీ పి వి నరసింహారావు. కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య, దేవాదాయ మంత్రి శ్రీ కె ప్రభాకరరెడ్డి ప్రముఖ కవి శ్రీ సి. నారాయణరెడ్డి పాల్గొంటారు. తర్వాత ఫుల్‌బాగ్, గౌలీపుర, అక్కన్నమాదన్న, బేలా, కసార్‌గట్టు దేవీ ఘటనములతో బయోలందమైన ఊరేగింపు లాల్‌దర్వాజ, పాలిబండ, చార్‌మీనార్, పత్తర్‌గట్టి మీదుగా కొత్త బాలాద్రివద్ద మాసీనదిదాకా వెళ్లి అక్కడ నిమర్జన జరుగుతుంది 8వ తేదీ మంగళవారం రోజున శ్రీ శరభలింగం గారు ద్వారా అన్నదానం జరుగుతుంది.

సైనికులకు లంచం

యిద్దరింగంలో అయిదారు పోలీసు, సిబ్బందితో కాపలా బందోబస్తు వారిపోతున్న సైగాన్ శీఘ్రబొమ్మ సైన్యాలకు ఉత్సాహాన్ని కలుగజేసేందుకుగాను సైనికాధికారులు కొత్తపద్ధతులు అవలంబిస్తున్నారు యిద్దరింగంలో ధైర్యసాహసాలు పదర్శించినవారికి 30 డాలరు నుంచి 600 డాలర్లవరకూ నగదు బహుమతులు ఇచ్చారట భవిష్యత్‌లో సైనికాధికారులకు, సైనికులకు, రిపిజిరేటర్లు, టెలివిజన్ సెట్లు, ఎయిర్ హోండా మోటర్ సైకిళ్ళు బహుమతులుగా పంచిపెట్టాలని నిర్ణయించబడినదట.

రోగ నిర్ణయం

అమెరికాలోని ఒక పట్టణంలో వున్న ఒక పశుత్వ ఆసుపత్రి ప్రధాన ద్వారం పక్క ఒక పెద్ద నోటీసు అంటించివుందట అల్పపనర పరిస్థితి ఏర్పడితే డాక్టర్‌ను వెంటనే కలుసుకోడానికి మారాలు దానిలో వ్రాసివున్నాయట కాని ఆ నోటీసు చివర ఇలా వ్రాసి వున్నదట "మీరు డాక్టర్ కోసం పరిగెత్తుకొచ్చి ఈ నోటీసు అంతా చదువుతూ నుంచొని వున్నారంటే అర్థం మీకు డాక్టర్‌తో తక్షణం పనిలేదన్నమాట కనుక తిరుగుబడిగా రిప్పొద్దున రండి!"

ఎత్తుకు పై ఎత్తు

ఉరుగ్వేలో ఈమధ్య ఇద్దరు దొంగలు ఒక దొంగతనం చేసి అభాసుపాలయ్యారు ఓ ఫ్యాక్టరీ కాషియర్ డబ్బు పట్టుకురావడానికి బ్యాంక్‌కు వెళ్ళి చెక్ మార్చి డబ్బు తీసుకుని లీవ్‌కేసుతో తిరిగి ఫ్యాక్టరీకి వెడుతోంటే ఆక్కడిరు దొంగలు కారాపి విప్రోలు చూపించి లీవ్ కేసు లాక్కున్నారట. పెనుగులాడటానికి బదులు ఫక్కపక్కనవ్వడం మొదలుపెట్టారట. వాళ్ళు లీవ్‌కేసు తెరిచిచూసేసరికి అందులో చిత్తుకాయితాలు పిక్కలుగా కనబడ్డాయట డామిట్! కథ అడ్డం తిరిగిందని వాళ్ళు లీవ్‌కేసుని కాషియర్ మొహాన కొట్టి పోయారట ఇంతకీ జరిగిందేమిటంటే తాను బ్యాంక్‌కు బయలు దేరినప్పటినుంచి ఇదరు తనను వెంబడిస్తున్నారని బ్యాంక్‌లోకి రాగానే బయట తిష్ఠవేసారని దానితో తనకి డౌట్ వచ్చి లంకు గుమాస్తానిలీవ్‌కేసులో డబ్బుబదులు చిత్తుకాయితాలు తుక్కు నుంచెప్పానని ఆనక విలేకరికి తెలియజేశాడట.

పందెం తెచ్చిన తంటా

బెల్జియంలో ఓఆసామి 1956లో 44 ఉడకబెట్టిన కోడిగుడ్డను 30 నిమిషాలో తిని ప్రపంచ రికార్డు స్థాపించాడట అప్పటి నుంచి ఇంతవరకూ ఆ రికార్డును అధిగమించినవారెవ్వరూలేరు కాని ఆస్ట్రేలియాలోని హెల్బుట్‌మే అన్న ఆసామి ఆ రికార్డును అధిగమిస్తాను అని పందెం కాసి లోగడ రికార్డు సంఖ్య అయిన 44 గుడ్లు కూడా తనలో చాలా తొందరగా తినేశాడట 40 తినేసరికి గ్రడు కిందకిదిగడంలేదట ఎగశ్వాస ప్రారంభమై. దానేవలికి కడుతేలేస్తా పొటిసంగతి దెబుడరుగు అని అతన్ని ఓటార్టిలో కూలేసి ఆసుపత్రికి తీసుకెళారట అక్కడ డాక్టరు ఓ ఇన్‌జెక్షన్ ఇచ్చి తిన్నవన్నీ కక్కించాడట.

నాసిక రాజు

ఉత్తర ఇటలీలోనినొరాగ్నాలో ఈమధ్య ముక్కులపోటీ జరిగింది ఇటలీలోకెలా ఎవరి ముక్కు పెద్దది అన్న పోటి 50 ఏళ్ళు దాటిన్నోరో పెద్ద అన్న ఆసామి ఇటలీ నాసిక రాజు" (కింగ్ ఆఫ్ నోసెస్")గా ఎన్నికయ్యాడు. అయన ముక్కు 69 మిల్లీ మీటర్ల పొడవు; 42 మిల్లీమీటర్ల వెడల్పు ఉందిట!

పెరుగుతున్న నేరాలు

పశ్చిమ జర్మనీలో మారణాయుధాలను ఉపయోగించి నేరాలు చేసేవారి సంఖ్య 1962 సంవత్సరంకన్న 1972లో పదిరెట్లు పెరిగిందని ఎఫ్.బి.ఐ. తెలియజేస్తోంది. అంటే రివాల్వర్లో కత్తోచూపి బెదిరించి జేబులు ఖాళీ చేసేదమన్నమాట దొంగతనాల సంఖ్య 1953 నుంచి ఇంతవరకూ నాలుగు రెట్లు పెరిగాయట. 1971లో 2,529 హత్యలు జరిగాయట. 1969తో పోల్చితే ఈ సంఖ్య 501 ఎక్కువట.

"చీకటిపడితే భయం"

అమెరికాలోని పెద్దపెద్ద నగరాలో నివసించే ప్రజల్లో 88శాతం మంది చీకటిపడితే బయటకు వెళ్ళడానికి భయపడతారు అని లైఫ్ పత్రిక తెలియజేసింది. అలాగని పగలు పూట వెడితే శాంతి క్షేమంగా ఇంటికి తిరిగి వస్తుందన్న గ్యారంటీ కూడా ఏమీలేదు. నేరాల మూలంగా ప్రజల మనస్తత్వం మారిపోతూందని ప్రజలు ఇళ్లలోంచి బయటకు వచ్చి రోడ్డు మీద నాలుగడుగులు నడవడం లేదని కూడా ఆ పత్రిక వ్రాస్తోంది.

ఆకాశాన్నంటుతున్న ధరలు

బ్రిటన్‌లో ఆహార పదార్థాల ధరలు గత పది సంవత్సరాలో రెట్టింపు అయ్యాయి అని లండన్ ఎకానమిస్ట్ తెలియజేసింది. ఎడ్వర్డ్ హీత్ ప్రధాన మంత్రి అయిన తరువాత నగరాల్లో బస్సుచార్జీలు 27 శాతం పెరిగాయి. పౌర నర్వీసులు 18 శాతం పెరిగాయి. ఇక వేతనాల సంగతి చెప్పాలంటే వాటిని టోరీలు ఎప్పుడో స్థంభింపచేశారు.

నిరుద్యోగం—ద్రవ్యోల్బణం

అమెరికాలో నిరుద్యోగ పరిస్థితిలో మార్పు ఏమీలేదు. ఈ మధ్య సంవత్సరాలో కార్మికులలో 5.9 శాతం మంది నిరుద్యోగులు. ఉద్యోగంకోసం ఎదురుచూస్తూ ఉన్నవారిలో 310,000 మంది ఇండో–చైనా యుద్ధ యోధులుకూడా వున్నారు.

మరొక తీవ్రమైన విషయం ఏమంటే ద్రవ్యోల్బణం. దీనినే ఇంగ్లీషులో "ఇన్‌ఫ్లేషన్" అంటారు. గత సంవత్సరం నుంచి టోకుధరలు 5.2 శాతం పెరిగాయి. ధరలు గత ఏడాదికన్నా ఇప్పుడు అంతరంతరం పెరుగుతున్నాయి.

వింతలు విశేషాలు

నారదుని బహులోక పర్యటన

(శివ పేజీ తరువాయి)

నాయంతిందాకా తిరిగారు వారిలో పన్నూ అగిపోయారు ఒక చోట అక్కడ ఓ స్విమ్మింగ్‌పూల్ ఉంది. కుర్రకారు అ.తా స్విమ్మింగ్ నేర్చుకుంటున్నారు. ఒకరి నొకరు త్రోసికొంటూ, పట్టీలు కొట్టుకొంటూ ఆహా! ఏమి ఆనందం చూసి తీరవలెగాని, చెప్పనలవిగాని (సారీ, రాయనలవిగాని) సంతోషంతో మునిగి తేలుతూ (అదే యీత గొడుతూ) ఉన్నారు కుర్రకుంకలు. నారదులవారు అక్కడికివెళ్ళి వినోదంగా చూడడం మొదలుపెట్టారు.

ఈతగాళ్ళు ఆయనవైపు చూసారు.

'మజా చేద్దామా' గుడ్లెగరేసాడు ఒకడు.

'ఓయస్' 'రెడీ' అంటూ అందరూ పూల్ లోంచి బయటకువచ్చారు.

'సార్, మీరుకూడా యీత నేర్చుకుంటారా' అన్నారు.

'ఊహూ. ఐవోట్ లర్న్. ఊరికే మీరు నేర్చుకుంటుంటే చూస్తున్నానంతే' అన్నారు నారదులవారు.

'పీల్, మీరుకూడారండి అందరం కల్సి నేర్చుకుందాం. బావుంటుంది. ఈత నేర్చుకోవడం ఎందుకైనా మంచిది.

'ఊహూ నాకు అక్కర్లేదయ్యా యీతలు, కోతలు' అన్నారు విసుగ్గా ముఖంపెట్టి సెయింటుగారు.

'వినే మటుకాలేదు. ఊ, కానియ్యండి' ఉషారిచ్చాడొక కొంటెకిష్టాయి.

అందరూ 'హుర్రే' అంటూ ఒక్కసారిగా కలిసి నారదులవారిని ఎతి పూల్‌లో పడేసి వాళ్ళూ అందలోదూకి కేరింతలు కొట్టడం మొదలుపెట్టారు. స్విమ్మింగ్‌పూల్ అల్లెలోతు లేదుకనుక నరిపోయింది అయినా నారదులవారు తట్టుకోలేక నోటిలోకి పోతున్న నీళ్ళను నములుతూ, అరుస్తూ లావొక్కింతయులేదు, ధైర్యము విలోలం అయ్యా'అనే పద్యం నీళ్ళు మింగుతూ.గడగడా చదివారు. (విష్ణుమూర్తి అర్రెవల్ కోసమైతే) ఊపిరి, విష్ణుమూర్తి ఈయన మొర వినిపించలేదు కాని శిష్యుడు మాత్రం కుర మూకను తిట్టుకుంటూ బయటకు తీసాడు నారదులవారిని.

తరువాత వస్త్రాలు ఆరబెట్టుకొని ఆక్కడాయి మూకను శపించాడు మనసులో. కాని, "నింకు మనంబు, నవ్యనవనీత సమానము పల్కుదారుణా బండల శక్తులయ్యము' కదా చూసుకుంటుంటే అందుకుని కాంత మూర్తియై ఇచ్చిన కానాన్ని విక్రయించేశారు అంతే అక్కడినుండి బారిపైపు గుర్రుచూపులు చూస్తూ వెళ్ళిపోయారు

లెటన్ గో బ్యాక్

మనసంతా చికాకుపై పోయింది నారదుల వారికి. తానేదో చేద్దామనుకున్నారు. ఏవేవో చూడాలి ఎంతెంతో నేర్చుకోవాలి అనుకున్నారు ఇవన్నీ దేవలోకంలోకూడా ప్రవేశపెట్టాలి. అని తలంచారు కాని అడుగు అడుగునా అవమానాలు. అనుమానాలు.

'ఇష్యా' దుఃఖపూరిత కంఠంతో అన్నారు,

'స్వామీ' అదే స్వరంతో అన్నారు శిష్యుడు

'ఇక మనం తపా కర్దేద్దామా'అన్నారు ఎదోచూస్తూ మునివరుడు.

'అదేమిటి స్వామి పది నెలలు లీవుపెట్టి పట్టుమని పదిరోజులైనా ఇక్కడ లేకుండా మళ్ళీ వెళ్ళిపోవడమే' అసంతృప్తిగా అన్నారు శిష్యుడు

'లేకపోతే' పది రోజులే ఇక్కడ మనం మెయింటెయిన్ చేయలేక పోతున్నాం ఇంకా ఎన్నోచూడాలని కున్నాము. కాని ఇప్పుడు నా మతి స్థిరంగాలేదు మనసు చెదిరిపోయింది. ఇప్పటికి పది రోజులు చాలు. కావాలంటే మళ్ళీ వదాం విష్ణుమూర్తి రాత్రి కలలో కొచ్చాడు. ఆయన డిస్ప్ప ఎక్కువయ్యాయి నాకు. ఆయన్ను చూడాలనే యాంత్రైటీ మితిమీరి పోతున్నది క్షణక్షణానికి. సాయంత్రానికల్లా అన్నీ సర్దేయ్. ఇక చాలు మనయాత్ర నొ లెటన్ గో బ్యాక్ యూర్ యర్లీ యాస్ పాజిబుల్' అన్నారు బాల బాధగా.

'స్వామీ: ఊర్వశమ్మకు తాయిలాలు' శిష్యుడి సానుభూతి.

'నీ బొంద. తాయిలాలేమిటి కడవా టాయిలెట్ సామాను అవన్నీ ఇప్పుడు పీటుకావు యీసారి వచ్చినప్పుడుచూద్దాం. ఇప్పుడిక వాటి ఊసెత్తకు హు త్వరగా రెడీ అవు' అంటూ విసుక్కున్నారు కలహాలోనుడు.

శిష్య పరమాణువు అన్నీ నర్ది పెట్టాడు అసలు సామానుతో టాన్సిస్టరుకూడా కలిసింది. ఎక్సెస్ట్ బాలీలు (అవి మాత్రం హోటలు గదిలో టేబిల్‌మీద పడుకొని ఉన్నాయి.

(అయిపోయింది)

35సం॥ అనుభవం
పరి బీజము మొదలు బీజములు మొదలగు వాటులకు అసలైన రేటుకే అసలైన
గోలిగూడ సంధు బస్ డిపో ఎదుట, రామ్‌చందర్ రోడ్, హైదరాబాద్-12 ఆఫీసు ఫోను: 42870 ఇంటి ఫోను: 39544

అమ్మకం
హైదరాబాదులో 554 చ గజములు 446 చ గజముల విస్తీర్ణం గల ఇండ్ల స్థలాలు అమ్మకమునకు గలవు హైదరాబాద్–విజయవాడ రోడ్డు అతిసమీపమునవున్నవి.
సంప్రదించండి: కె. బి. తిలక్, 2–2–1136/14, న్యూనల్లకుంట, హైదరాబాద్–44.

JUPITER
ROLLING SHUTTERS
హైదరాబాద్, ఫోన్: 72816

జ్యోతిషం
విచారించండి మీ భవిష్యత్ జ్యోతిషంద్వారా సరిగా చెప్పబడును బ్యాదులు కష్టాలు తొలగిపోవుటకు ప్రేమ వివాహాలకు మైత్రత్వానికి, ఉద్యోగ ప్రమోషన్, పిల్లలు మొదలగువాటికి సర్వసమస్యలూ పొందండి స్త్రీలకు ప్రత్యేక వసతులు వేళలు: ఉ 8–00 నుండి 12–00 సా 4–00 నుండి 8–00 గంటలు సంప్రదించండి
ఆర్. శక్తివాలా
కాంపల్లి రిలైన్స్టెన్ పక్క పోలీస్‌స్టేషన్ ఎద